తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రారంభం

తుంగతుర్తిలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలో రూ.72 లక్షలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని రానున్న రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా కొనుగోలు చేసి రైతుకు భరోసా కల్పించాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి స్థానాలు కేవసం చేసుకునేలా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డివిజనల్ అధికారి కె.నాగేశ్శర్మ, తుంగతుర్తి వ్యవసాయ శాఖ అధికారి సురేశ్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనూరాధాకిషన్‌రావు, మార్కెట్ మాజీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, ఒరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, మడ్డి కృష్ణమూర్తి, పెద్దబోయిన అజయ్‌కుమార్, రాంబాబు, గంగరాజు, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, ముత్యాల వెంకన్న పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

● జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 26 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే నారీ శక్తి పురస్కారం-2024 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధూ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ దైద వెంకన్న, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దైద అనిత, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్, ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి పుట్టల మల్లేశ్, హోప్ ఆర్గనైజర్స్ జాటోతు చిలమ్మ, దొంతగాని కరుణాకర్, కాసా అనసూర్య, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ, ధరావత్ లచ్చు నాయక్ పాల్గొన్నారు.

కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి

నూతన చైర్మన్‌ను సన్మానిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ పాండురంగారావు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 26 : కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్‌పై ఇటీవల కాలంలో సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో సోమవారం నూతన చైర్మన్ నియామకం కోసం సూర్యాపేట డీఎస్‌ఓ పద్మ నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, పలువురు రైతులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, వైస్ చైర్మన్ బుడిగం నరేశ్, ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాస్‌రావు, వరప్రసాద్‌రెడ్డి, వంగవీటి రామారావు, ఆవుదొడ్డి ధనమూర్తి, డైరెక్టర్లు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేళ్లచెర్వులో శివలింగాన్ని తాకిన సూర్య కిరణాలు

శివలింగంపై పడ్డ భానుడి కిరణాలు

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 26 : స్థానిక స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వేకువజామున శివలింగాన్ని సూర్య కిరణాలు తాకాయి. ప్రతి ఏడాది శివరాత్రి ముందు రోజుల్లో ఒకసారి, కార్తీకమాసంలో మరోసారి శివలింగాన్ని భానుడి కిరణాలు తాకుతుంటాయని అర్చకుడు కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మ తెలిపారు. ఈ సందర్భంగా స్వయంభువుడికి పంచామృత అభిషేకాలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామి వారిని పూలతో విశేషంగా అలంకరించారు. దాతల సాయంతో భక్తులకు అన్నదానం చేశారు.

ఆర్.జి.రావు (రుక్మిణి గోవిందా రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్)

ప్రవేశ ప్రకటన

10వ తరగతి తరువాత పేద మరియు మెరిట్ కలిగిన విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ కోచింగ్ ఇస్తూ ఇంటర్ పూర్తయ్యే వరకు హాస్టల్ వసతి (అబ్బాయిలు కి మాత్రమే 2024-25) వృత్తివిద్య మరియు ఆపై చదువులకు ప్రొఫెషనల్ Courses (NEET, IIT- JEE, CAT, GATE, Civil Services Exams) అర్హత కలిగిన విద్యార్థులకు సహకారం అందించబడుతుంది. గత రెండు దశాబ్దాల నుండి విద్యారంగం లో విశేష అనుభవం గడించి వేలాది మంది విద్యార్థులకు జీవితాన్ని ఇచ్చిన శ్రీ బొంత నర్సింగ్ రావు గారు పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం మంచి ప్రణాళిక ను రూపొందించారు. రిజిస్ట్రేషన్ కొరకు చివరి తేదీ 05.04.2024. Ph.No.9154989737, Email: rget@suryaglobalschool.com కింది లింక్ ద్వారా https://forms.gle/okDfphhDNNACZUxi6 సంప్రదించి వివరాలు నమోదు చేసుకోండి. అర్హత కలిగిన వారికి ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చెయ్యబడును. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి.

Sd/- Chairman, RG Rao Educational Trust, Hyderabad.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

TO-LET

★హుజూర్ నగర్, మెయిన్ రోడ్ నందు 6 షాపులు రెంటుకు కలవు. ఈ ఫోన్ నెంబర్ నందు సంప్రదించగలరు. సెల్: 8121841370.
NT-311624

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

CHANGE OF NAME

★I, RAHAMATHULLA (Old Name), R/o. 5-9-149, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Name as MOHAMMED RAHMATHULLA (New Name), S/o. Khasim Mohammed.
NT-311957

★I, HAFISA BEGUM (Old Name), R/o. 5-9-149, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Name as HAFEEZA BEGUM (New Name), W/o. Mohammed Rahmathulla.
NT-311957

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, ఫిబ్రవరి 26 : పిల్లల్లో పౌష్టికాహార లోపం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ అధికారులతో పిల్లల్లో పౌష్టికాహార లోపం, వయసుకు తగ్గ ఎత్తు, బరువులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పక్కా ప్రణాళికతో గ్రామ, మండల, పట్టణాల్లో పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలను (ఆరు నెలల నుంచి ఐదేండ్ల వరకు) గుర్తించి ఎన్‌ఆర్‌సీలో అడ్మిట్ చేసి మెరుగైన వైద్యం, నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే 776 మంది పిల్లలను గుర్తించడం జరిగిందని వారికి స్థానిక ఆస్పత్రుల్లో వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. పీహెచ్‌సీల్లో ప్రతి మంగళవారం పిల్లలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు పౌష్టికాహారం అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సెబ్ సెంటర్ల నిర్మాణం కోసం అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్‌రెడ్డి, డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద న్యూ లీడ్ బ్యాంక్ మేనేజర్ చింతల బాపూజీతో కలిసి 2కే రన్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఆర్‌బీఐ మార్చి 2 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు చెప్పారు. రన్ స్థానిక సద్దుల చెరువు వరకు కొనసాగింది. కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మత్స్యకార సొసైటీల బలోపేతానికి కృషి

జిల్లాలోని మత్స్యకార సొసైటీలను బలోపేతం చేసి వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మత్యశాఖపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంక్ రుణాలను మంజూరు చేయాలన్నారు. మత్స్యకార సంఘాలను బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులను మత్స్యశాఖకు బదలాయింపు చేయాలని పంచాయతీలకు ఉత్వర్వులు జారీ చేయాలన్నారు. ఎండిపోయిన చెరువుల రకం (లీజు) మాఫీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆ శాఖ అధికారి రూపేందర్ సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేసవి యాక్షన్ ప్లాన్ పటిష్టంగా ఉండాలి

వచ్చే వేసవి నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు జాగ్రత్తగా పరిశీలన చేసి వెంటనే సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 48 దరఖాస్తులు రాగా వాటిని ఆయా శాఖల అధికారులకు పంపించారు. జడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూదనరాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

● ఎంపీపీ గోపాల్

పాలకవీడు మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుచున్న ఎంపీపీ గోపాల్

పాలకవీడు, ఫిబ్రవరి 26 : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నదని, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సమన్వయం చేసుకుని పాలన కొనసాగించాలని సూచించారు. సాగర్ నీరు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటాయని తాగునీటికి సైతం ఇబ్బందులు తలెత్తుతున్నట్లు చెప్పారు. బోర్లన్ని ఎండిపోయి ప్రజలంతా మిషన్ భగీరథ నీటిపై ఆధార పడుతున్నందున సక్రమంగా అందించాలని సూచించారు. పంటలు లేక గ్రామాల్లో ప్రజలు ఉపాధి కోల్పోతున్నారని, ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతీ కుటుంబానికి పని కల్పించాలని తెలిపారు. మహంకాళీగూడెంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ.2 లక్షలు మంజూరు చేసిందని విద్యుత్ అధికారులు వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ నెల 27 నుంచి గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల విద్యుత్‌కు అర్హులెందరు ఉన్నారో విద్యుత్ అధికారులు వివరించారు. సజ్జాపురం గ్రామంలో గొర్రెల పంపిణీ పథకంలో గతంలో 82 మంది లబ్ధిదారులు డీడీలు తీయగా వారి పరిస్థితిపై చర్చించారు. ఎంపీటీసీ దొంగల వెంకటయ్య మాట్లాడుతూ.. యల్లాపురం, గుడుగుంట్లపాలెం గ్రామంలో మిషన్ భగీరథ నీటిని సక్రమంగా పంపిణీ చేయడం లేదని, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. మూసీ నది పూర్తిగా ఎండిపోవడంతో గ్రామాల్లో పశువులకు నీరు దొరకడం లేదని ప్రభుత్వంతో మాట్లాడి మూసీ నీటిని విడుదల చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీఓ లక్ష్మి, తాసీల్దార్ శ్రీదేవి, ఎంపీఓ దయాకర్, ఎంఈఓ ఛత్రూనాయక్, వైస్ ఎంపీపీ ఉపేందర్, ఎంపీటీసీలు ఉపేందర్, కవిత, వెంకటయ్య పాల్గొన్నారు.

జాన్‌పహాడ్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ గోపాల్ ప్రారంభించారు. ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.25 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోతీలాల్‌నాయక్, సుబ్బారావు, నరసింహారావు, జ్యోతిలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీల్లో సహస్రకు గోల్డ్ మెడల్


గోల్డ్ మెడల్‌తో సహస్ర

నేరేడుచర్ల, ఫిబ్రవరి 26 : నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన ఎశమల్ల సహస్ర జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలో ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టును మొదటి స్థానంలో నిలిపి గోల్డ్‌మెడల్ సాధించింది. సహస్ర హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో గల శ్రీవిశిష్ట జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ బైపీసీ చదువుతున్నది. బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో ఈ నెల 25న జరిగిన 41వ జాతీయ బేస్ బాల్ పోటీల్లో సహస్ర సారధ్యంలో తెలంగాణ జట్టు జాతీయ స్థాయి పోటీల్లో గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించింది.

వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి చట్టం తేవాలి

● తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య

కోదాడ రూరల్, ఫిబ్రవరి 26 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం రుపొందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సూర్యాపేట జిల్లా వ్యసాయ కార్మిక సంఘం విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో మట్టిపల్లి సైదులు, ఎం. ముత్యాలు, పి.సత్యం, కె. వెంకటనారాయణ, ఎస్.జానయ్య, ఎస్ శ్రీను, ఎన్. వెంకటేశ్వర్లు, భిక్షం, బాబు, స్వరాజ్యం, రవి, కిరణ్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తుంగతుర్తి, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మెడివిజన్ ఆస్పత్రి సహకారంతో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 51 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు పాలవరపు సంతోష్, కో-ఆర్డినేటర్ ఏడుకొండలు, సంఘం మండల నాయకులు కాసా మల్లయ్య, పుల్లయ్య, ఓరుగంటి అంతయ్య పాల్గొన్నారు.

వెలిదండలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

గరిడేపల్లి, ఫిబ్రవరి 26 : మండలంలోని వెలిదండ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మలిదశ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ మేకల నాగేశ్వర్‌రావు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రాయినిగూడెం, గానుగుబండ ఎంపీటీసీలు బి.సందప్, పి.పరమేశ్, ఓంకార్, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు చెనగాని సాంబయ్య, నాయకులు రాములు, నర్సింహారావు, ఆదూరి కోటయ్య, మట్టయ్య, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్‌రావు, జగన్, రాజు పాల్గొన్నారు.

రేపు మేళ్లచెర్వు శివాలయంలో బహిరంగ వేలం

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 26 : స్థానిక స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో మార్చి 8 నుంచి 12 వరకు జరిగే మహ శివరాత్రి జాతర సందర్భంగా కొబ్బరి కాయలు అమ్ముకునే హక్కుతో పాటు కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు కోసం బుధవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ గుజ్జుల కొండారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా డిపాజిట్ చెల్లించాలని సూచించారు. తై బజార్ మార్చి 2వ తేదీన నిర్ణయించినట్లు వెల్లడించారు.

నేడు మట్టపల్లి క్షేత్రంలో వస్తువుల విక్రయానికి బహిరంగ వేలం

మఠంపల్లి, ఫిబ్రవరి 26 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కిరాణం, జనరల్ ఫ్యాన్సీ సామగ్రి అమ్ముకొను, అలాగే కొబ్బరి చిప్పలు సేకరంచే హక్కులకు మంగళవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, ఈఓ సిరికొండ నవీన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆసక్తి గల వారు టెండర్ షెడ్యూల్ ధర రూ.వెయ్యి చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

నేడు నేరేడుచర్ల మండల సర్వసభ్య సమావేశం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 26 : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నట్లు చెప్పారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. సమావేశానికి హాజరయ్యే వివిధ శాఖల అధికారులు పూర్తి ప్రగతి నివేదికతో రావాలని పేర్కొన్నారు.

సాగర్ నీటిని విడుదల చేయాలి

● సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, ఫిబ్రవరి 26 : రాష్ట్ర ప్రభుత్వం సాగర్ నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో 518 అడుగుల మేర నీటి మట్టం ఉన్నందున రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుల బాధలను ప్రత్యక్షంగా చూస్తున్నందున వెంటనే సాగు, తాగు నీటి అవసరాలకు నీటిని విడుదల చేయాలని కోరారు.

బొడ్రాయిబజార్ : పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయం తాకట్టు

● సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

మునగాల: మునగాలలో నిరసనలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 26 : దేశంలో వ్యవసాయాన్ని, రైతులను ఆగం చేసేందుకే ప్రధాని మోదీ కంకణం కట్టుకున్నాడని, వ్యవసాయాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఢిల్లీలో రైతులు నిర్వహిస్తున్న ఉద్యమానికి మద్దతుగా సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. గతంలో రైతుల సమస్యలపై ఢిల్లీలో ఉద్యమం చేసిన సమయంలో 750 మంది రైతులు, ప్రస్తుతం ముగ్గురు రైతులను మోదీ బలి తీసుకున్నట్లు దుయ్యబట్టారు. మోదీని గద్దె దింపితేనే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. మోదీ గద్దె దిగే వరకు తమ ఉద్యమం ఆగదని, రైతులకు పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు, మేకల శ్రీనివాస్, ఉస్తెల నారాయణరెడ్డి, ఎల్లంల యాదగిరి, దుళిపాళ ధనుంజయనాయుడు, బద్దం కృష్ణారెడ్డి, ఎస్.కె.లతీఫ్, దేవరం మల్లేశ్వరి, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

మునగాలలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

మునగాల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేఖ విధానాలకు నిరసిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి అండర్‌పాస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, దేవరం వెంకట్‌రెడ్డి, చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, సైదా పాల్గొన్నారు.

డబ్ల్యూటీఓ నుంచి భారత్ బయటికి రావాలి : సీపీఐ(ఎంఎ

నేరేడుచర్ల : డబ్ల్యూటీఓ (ప్రపంచ వాణిజ్య సంస్థ) నుంచి భారత్ బయటకు రావాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. డబ్ల్యూటీఓ ఆదేశాల మేరకు రైతులు, కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రధాని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ స్థానిక చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడారు. డబ్ల్యూటీఓ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ చేస్తున్నదని, రైతులకు గిట్టుబాటు ధర లేకుండా నల్ల చట్టాలను చేస్తూ కార్మికుల లేబర్ కోడ్‌ను రద్దు చేస్తుందని కేంద్రంపై మడ్డిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు వాసా పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, వాసా కరుణాకర్, సత్యక్క, పావని, లక్ష్మి, సోమమ్మ, మల్లేశ్వరి, మాలాంబి, దుర్గమ్మ, కోటమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

సోమప్ప ఆలయంలో శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 26 : మండలంలోని బూర్గులతండా, సోమారం గ్రామ పంచాయతీల పరిధిలో గల అతి పురాతన సోమప్ప సోమేశ్వర దేవాలయం వద్ద ఈ నెల 8 నుంచి నిర్వహించే మహ శివరాత్రి ఉత్తవ ఏర్పాట్లను సోమవారం నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకట్‌రెడ్డి పరిశీలించారు. ఆలయ ఆవరణలో శామియానాలు, తాగునీరు, వాహనాల పార్కింగ్, వివిధ దుకాణాల ఏర్పాటు, మూసీ నదిలో పుణ్య స్నానాల ఏర్పాట్లను వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు రాచకొండ రామ్‌మోహన్‌రావు, కాంగ్రెస్ నాయకులు కట్ట రామారావు, కట్టా గణేశ్‌రెడ్డి, కొణతం చిన్న సీతారాంరెడ్డి, పోలిశెట్టి వినయ్, మచ్చ శ్రీను, సైదులు, సత్యనారాయణ, అజయ్, కృష్ణారెడ్డి, రామకృష్ణ, వ్యాపారవేత్తలు మోహన్, సుబ్బారావు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామికి వైభవంగా చక్రతీర్థ స్నానం

స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 26 : పట్టణంలోని ఫణిగిరి గుట్టపై కొలువైన సీతారామ చంద్రస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి చక్రస్నానం ఘనంగా నిర్వహించినట్లు దేవాలయం ఈఓ గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని విశ్వక్సేనులను పురుషసూక్త సహితంగా పట్టు వస్త్రాలతో, తులసి మాలలతో అలంకరించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నాగారం, ఫిబ్రవరి 26 : విద్యుదాఘాతంతో రైతు మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని మాచిరెడ్డిపల్లె గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన మట్టగజం అవిలయ్య (45) రోజులాగే పొలానికి వెళ్లాడు. మోటార్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతికి, వీపు భాగంలో విద్యుత్ తీగ లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అవిలయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

కారు ఢీకొని వృద్ధురాలు..

చివ్వెంల : రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లి వద్ద గల జాతీయ రహదారి 65పై సోమవారం జరిగింది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దురాజ్‌పల్లికి చెందిన పొనుగోటి రుక్కమ్మ (60) రోడ్డు దాటుతున్న క్రమంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో రుక్కమ్మ తీవ్రంగా గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కూతురు మాధవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి..

కోదాడ రూరల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందాడు. రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెర్వు మండలం దొండపాడు గ్రామానికి చెందిన వెంకటాప్వారెడ్డి (51) ఈ నెల 15న కోదాడ నుంచి దొండపాడుకు బైక్‌పై వెళ్తుండగా మండల పరిధిలోని గుడిబండ శివారు కాపుగల్లు స్టేజీ వద్ద ఆటో ఢీకొనడంతో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.